विधायी ॥ अनुभाग
राजभाषा खण्ड
सं. ...........
तारीख.........

रजिस्ट्री सं डी — २२१
Registered No. D - 221
రిజిస్ట్రీ సంఖ్య డి - 221

मूल्य रु 5.00 पैसे
[Price Rs. 5.00 Paise.
మూల్యము : రూ. 5.00 పైసలు.

# भारत का राजपत्र
# The Gazette of India
# భారత రాజపత్రము

असाधारण
**EXTRAORDINARY**
అసాధారణ

भाग XVI अनुभाग 1
**Part XVI Section 1**
భాగము XVI అనుభాగము 1

प्राधिकार से प्रकाशित
**PUBLISHED BY AUTHORITY**
ప్రాధికారము ద్వారా ప్రచురింపబడినది

| | | | | |
|---|---|---|---|---|
| सं. ३<br>No. 3<br>సంఖ్య 3 | नई दिल्ली<br>New Delhi<br>న్యూఢిల్లీ | सोमवार<br>Monday<br>సోమవారము | २५ जून, २००१ / आषाढ, १९२३ शक<br>25th June, 2001 / Ashada, 1923 Saka<br>25 జూన్, 2001 / ఆషాఢ, 1923 శక | खंड १२<br>Vol. 12<br>సంపుటము. 12 |

## MINISTRY OF LAW AND JUSTICE
## (LEGISLATIVE DEPARTMENT)

*New Delhi, 15th December, 2000 / 4-5 Margashira, 1922 Saka*

The translation in Telugu of the following namely :-

(1) The Excise (Spritis) Act, 1863 (Act No. 16 of 1863); (2) The Arya Marriages Validation Act, 1937 (Act No. 19 of 1937); (3) The Official Languages Act, 1963 (Act No. 19 of 1963); (4) The Muslim Personal Law (Shariat) Application Act, 1937 (Act No. 26 of 1937); (5) The Unclaimed Deposits Act, 1866 (Act No. 25 of 1866); (6) The Indian Matrimonial Causes (War Marriages) Act, 1948 (Act No. 40 of 1948); (7) The Converts Marriage Dissolution Act, 1866 (Act No. 21 of 1866); (8) The Hyderabad Export Duties (Validation) Act, 1955 (Act No. 20 of 1955); (9) The forfeited Deposits Act, 1850 (Act No. 25 of 1850); (10) The Anand Marriage Act, 1909 (Act No. 7 of 1909); (11) The Kazis Act, 1880 (Act No. 12 of 1880); (12) The Cutchi Memons Act, 1938 (Act No. 10 of 1938) and (13) The Mussalman Wakf validation Act, 1913 (Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

(Act No. 6 of 1913) are hereby published under the authority of the President and shall be deemed to be the authoritative texts thereof in Telugu under clause (a) of Section 2 of the Authoritative Texts (Central Laws) Act, 1973 (50 of 1973).

### శాసన మరియు న్యాయపాలన మంత్రిత్వశాఖ
### (శాసన నిర్మాణ విభాగము)

*న్యూఢిల్లీ, 15 డిసెంబరు, 2000 / 4-5 మార్గశిర, 1922 శక*

ఈ క్రింది చట్టములు అనగా :--

(1) ది ఎక్సైజ్ (స్పిరిట్స్) యాక్టు, 1863 (1863లోని 16వ చట్టము); (2) ది ఆర్య మ్యారేజెస్ వ్యాలిడేషన్ యాక్టు, 1937 (1937లోని 19వ చట్టము); (3) ది అఫీషియల్ ల్యాంగ్వేజెస్ యాక్టు, 1963 (1963లోని 19వ చట్టము); (4) ది ముస్లిం పర్సనల్ లా (షరియత్) అప్లికేషన్ యాక్టు, 1937 (1937లోని 26వ చట్టము); (5) ది అన్‌క్లెయిండ్ డిపాజిట్స్ యాక్టు, 1866 (1866లోని 25వ చట్టము); (6) ది ఇండియన్ మ్యాట్రిమోనియల్ కాజెస్ (వార్ మ్యారేజెస్) యాక్టు, 1948 (1948లోని 40వ చట్టము); (7) ది కన్‌వర్ట్స్ మ్యారేజ్ డిసొల్యూషన్ యాక్టు, 1866 (1866లోని 21వ చట్టము); (8) ది హైదరాబాదు ఎక్స్‌పోర్ట్ డ్యూటీస్ (వ్యాలిడేషన్) యాక్టు, 1955 (1955లోని 20వ చట్టము); (9) ది పోర్‌ఫిటెడ్ డిపాజిట్స్ యాక్టు, 1850 (1850లోని 25వ చట్టము); (10) ది ఆనంద్ మ్యారేజ్ యాక్టు, 1909 (1909లోని 7వ చట్టము); (11) ది కాజీస్ యాక్టు, 1880 (1880లోని 12వ చట్టము); (12) ది కఛిమెమన్స్ యాక్టు, 1938 (1938లోని 10వ చట్టము) మరియు (13) ది ముసల్మాన్ వక్ఫ్ వ్యాలిడేషన్ యాక్టు, 1913 (1913లోని 6వ చట్టము) యొక్క తెలుగు అనువాదములను రాష్ట్రపతి ప్రాధికారము క్రింద ఇందుమూలముగా ప్రచురించడమైనది. ఈ అనువాదములను ఆ చట్టములకు, ప్రాధికృత పాఠముల (కేంద్ర శాసనముల) చట్టము, 1973 (1973లోని 50వ చట్టము) యొక్క 2వ పరిచ్ఛేదములోని ఖండము (ఏ) క్రింద ప్రాధికృత తెలుగు పాఠములైనట్లు భావించవలెను.

# ముస్లిం వైయక్తిక శాసనము (షరియత్) వర్తింపు చట్టము, 1937

## (1937 లోని 26వ చట్టము)

(7 అక్టోబరు, 1937)

ముస్లిం వైయక్తిక శాసనము (షరియత్)ను ముసల్మానులకు వర్తింపజేయుటకు నిబంధనలు చేయుటకైన చట్టము

ముస్లిం వైయక్తిక శాసనము (షరియత్)ను ముసల్మానులకు వర్తింప చేయుటకై నిబంధనలు చేయుట ఉపయుక్తమైనందున, ఇందుమూలముగ ఈ క్రింది విధముగ శాసనము చేయడమైనది.

సంగ్రహనామము, విస్తరణ.

1. (1) ఈ చట్టమును ముస్లిం వైయక్తిక శాసనము (షరియత్) వర్తింపు చట్టము, 1937 అని పేర్కొనవచ్చును.

(2) ఇది జమ్మూ-కాశ్మీరు రాజ్యము మినహా యావద్భారత దేశమునకు విస్తరించును.

ముసల్మానులకు వైయక్తిక శాసనమును వర్తింపజేయుట.

2. (వ్యావసాయిక భూమికి సంబంధించిన ప్రశ్నలు మినహా) మరణశాసన రహితమైన ఉత్తరాధికారమునకు, వారసత్వములోగాని కాంట్రాక్టు ననుసరించి గాని, దానముగాగాని, వైయక్తిక శాసనము యొక్క ఏదేని ఇతర నిబంధన క్రింద గాని, పొందిన స్వంత ఆస్తితో సహా స్త్రీల ప్రత్యేక ఆస్తికి, వివాహమునకు, తలాక్, ఇలా, జిహర్, లియాన్, ఖులా మరియు ముబారత్‌తో సహా వివాహ విచ్ఛేదమునకు, భరణపోషణకు, డవరుకు, సంరక్షకత్వమునకు, దానములకు, ట్రస్టులకు మరియు ట్రస్టు ఆస్తులకు మరియు (దానధర్మములు, ధార్మిక సంస్థలు, ధర్మాదాయములు, దేవాదాయములు కాక) ఇతర వక్ఫులకు సంబంధించిన ప్రశ్నలన్నింటిలో, పక్షకారులు ముసల్మానులైన కేసులలో తద్విరుద్ధముగ ఏదేని ఆచారము లేక వాడుక ఉన్నప్పటికిని, అనుసరించవలసిన నిర్ణయ నియమము ముస్లిం వైయక్తిక శాసనము (షరియత్) అయియుండవలెను.

ప్రఖ్యానము చేయుటకు అధికారము. 1872 లోని 9వ చట్టము.

3. (1) (ఎ) తాను ముసల్మాను వ్యక్తిననియు,

(బి) తాను భారతీయ కాంట్రాక్టు చట్టము, 1872లోని 11వ పరిచ్ఛేదపు యొక్క భావపరిధిలో కాంట్రాక్టు చేసికొనుటకు సమర్థుడననియు, మరియు

(సి) తాను ఈ చట్టము విస్తరించునట్టి రాజ్యక్షేత్రములలోని నివాసస్థుడ ననియు,-

విహిత ప్రాధికారిని తృప్తిపరచు ఏ వ్యక్తియైనను - విహిత ప్రరూపములో మరియు విహిత ప్రాధికారి సమక్షమున దాఖలు చేయబడిన ప్రఖ్యానము ద్వారా, ఈ పరిచ్ఛేదపు నిబంధనల వలన కలుగు మేలును తాను పొందగోరుచున్నానని - ప్రఖ్యానించవచ్చును. అటు పిమ్మట 2వ పరిచ్ఛేదపు నిబంధనలు, ఇందు పేర్కొనబడిన విషయములకు అదనముగా, దత్తత, వీలునామాలు మరియు అనురిక్తములు కూడ ఆ పరిచ్ఛేదములో నిర్దిష్టపరచబడియుండిన ఎట్లో అట్లే ప్రఖ్యాన కర్తకును, అతని మైనరు బిడ్డలందరికిని మరియు వారి అనువంశీయులకును వర్తించవలెను.

(2) ఉపపరిచ్ఛేదము (1) క్రింద చేయబడిన ప్రఖ్యానమును స్వీకరించుటకు విహిత ప్రాధికారి నిరాకరించినయెడల, ప్రఖ్యానమును చేయగోరు వ్యక్తి, ఈ విషయమున రాజ్యప్రభుత్వము సాధారణ, లేక ప్రత్యేక ఉత్తరువు ద్వారా నియమించునట్టి అధికారిక్కి, అపీలు చేయవచ్చును, మరియు అపీలుదారు ప్రఖ్యానము చేయుటకు హక్కు కలిగియున్నాడని అట్టి అధికారి తృప్తిచెందినయెడల, దానిని స్వీకరించుమని విహిత ప్రాధికారికి ఉత్తరువునేయవచ్చును.

నియమములు చేయు అధికారము. 4. (1) రాజ్యప్రభుత్వము ఈ చట్ట ప్రయోజనములను నెరవేర్చుటక్కై నియమములను చేయవచ్చును.

(2) ప్రత్యేకించి మరియు పైన తెలిపిన అధికారము యొక్క వ్యాపకతకు భంగము కలుగకుండ, అట్టి నియమములు ఈ క్రింది అన్ని, లేక అందులో కొన్ని విషయములక్కై నిబంధనలు చేయవచ్చును:—

అవేవనగా—

(ఎ) ఈ చట్టము క్రింద ప్రఖ్యానములు ఏ ప్రాధికారి సమక్షమున మరియు ఎట్టి ప్రరూపములో చేయబడవలెనో ఆ ప్రాధికారిని అట్టి ప్రరూపమును విహితపరచుట;

(బి) ప్రఖ్యానములు దాఖలు చేయుటకును, ఈ చట్టము క్రింద తన కర్తవ్యములు నిర్వహించు ఎవరేని వ్యక్తి, ప్రైవేటు నివాసములలో హాజరగుటకు చెల్లింపబడవలసిన ఫీజును విహితపరచుట; మరియు అట్టి ఫీజు, ఏ సమయముల యందు చెల్లింపబడవలెనో మరియు అది ఏ రీతిలో వసూలు చేయబడవలెనో విహితము చేయుట.

(3) ఈ పరిచ్ఛేదపు నిబంధనల క్రింద చేయబడిన నియమములు, రాజపత్రములో ప్రచురించబడవలెను. అటుపై అవి ఈ చట్టములో అనుశాశితమై యుండిన ఎట్లో అట్లే ప్రభావము కలిగియుండును.

(4) రాజ్య ప్రభుత్వముచే ఈ చట్టము క్రింద చేయబడిన ప్రిమ్మట వీలైనంత శీఘ్రముగా, ఆ రాష్ట్ర శాసనమండలి సమక్షమున ఉంచవలెను.

5. (కొన్ని పరిస్థితులలో న్యాయస్థానముచే వివాహ విచ్ఛేదనము) ముస్లిం
1939 లో 8. వివాహ విచ్ఛేదన చట్టము, 1939 యొక్క 6వ పరిచ్ఛేదము ద్వారా రద్దు చేయడమైనది.

రద్దులు. 6. ఈ దిగువ పేర్కొనబడిన చట్టముల యొక్కయు వినియమముల యొక్కయు ఈ క్రింద పేర్కొనబడిన నిబంధనలు, ఈ చట్టపు నిబంధనలకు అననుగుణముగనున్నంతమేరకు రద్దు చేయబడవలెను, అవేవనగా:—

(1) 1827లోని బొంబాయి వినియమము 4 యొక్క 26వ పరిచ్ఛేదము.

1873లో 3. (2) మద్రాసు సివిలు న్యాయస్థానముల చట్టము, 1873 యొక్క 16వ పరిచ్ఛేదము.

1876లో 18. (4) ఔధ్ శాసనముల చట్టము, 1876 యొక్క 3వ పరిచ్ఛేదము.

1872లో 4. (5) పంజాబు శాసనముల చట్టము, 1872 యొక్క 5వ పరిచ్ఛేదము.

1875లో 20. (6) సెంట్రల్ ప్రావిన్సుల శాసనముల చట్టము, 1875 యొక్క 5వ పరిచ్ఛేదము; మరియు

1877లో 3. (7) అజ్మీరు శాసనముల వినియమము, 1877 యొక్క 4వ పరిచ్ఛేదము.